క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: నిజామాబాద్ జిల్లా 9వ ఐఎఫ్‌టీయూ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్ అన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సఫాయి కార్మికులకు నెలసరి జీతం రూ.26వేలు ఇవ్వాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు సాయిలు, గంగుబాయి, లక్ష్మీ, భూమేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేపై విమర్శలు సరికాదు



సిరికొండ: రేవంత్‌రెడ్డి పాదయాత్రలో ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌పై కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి విమర్శలు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే అర్హత భూపతిరెడ్డికి లేదన్నారు. వైస్ ఎంపీపీ రాజన్న, పీఏసీఎస్ చైర్మన్ గంగారెడ్డి, సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీటీసీ లింగం, రాజేందర్, సంతోష్ రెడ్డి, సురేందర్, గౌస్, గంగాధర్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి




మోపాల్(నిజామాబాద్‌రూరల్): మంచిప్ప గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఇటీవల సీఎం ద్వారా మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ నిధులు విడుదల చేసిన సందర్భంగా మంజూరి పత్రాలను ఆయన మహిళలకు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యదర్శి నివేదికను సభ ముందుంచారు. అంతకుముందు ప్రైమరీ, హైస్కూల్‌లో కిచెన్ షెడ్లు, మూత్రశాలలు, మరుగుదొడ్ల పనులకు సర్పంచ్ భూమిపూజ చేశారు. మండల కో–ఆప్షన్ అజీమ్, ఉపసర్పంచ్ జగదీష్, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో శుక్రవారం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విస్తరణ అధికారులు శంకర్, సుజాత, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

గద్దె నిర్మాణానికి భూమిపూజ



ధర్పల్లి: మండలంలోని గోవింద్‌పల్లి గ్రామ శివారులో జంబి గద్దె నిర్మాణానికి శుక్రవారం వీడీసీ ఆధ్వర్యంలో సర్పంచ్ గోలెం మోహన్, ఎంపీటీసీ శేఖర్ గౌడ్, వీడీసీ సభ్యులు భూమిపూజ చేశారు. చైర్మన్ కర్రోల్ల శ్రీకాంత్, వైస్ చైర్మన్ గోలెం గంగారాం, కూన సాయిలు, కుంట శ్రీనివాస్ పాల్గొన్నారు.

54మందికి ఉద్యోగాలు

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 54మందికి ఉద్యోగాలు వచ్చినట్టు కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్లేస్మెంట్లో వివిధ కళాశాలలకు చెందిన వారు 471 మంది విద్యార్థులు హాజరవ్వగా.. 54 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు తెలిపారు.

బస్సులు రాని బస్టాండ్

- అలంకారప్రాయంగా నగరంలోని బోధన్ రోడ్డు బస్టాండ్
- రోడ్డుపై ప్రయాణికుల పడిగాపులు
- పట్టించుకోని అధికారులు



నగరంలోని బోధన్ రోడ్డు బస్టాండ్

ఖలీల్‌వాడి: నగరంలోని 'బోధన్ రోడ్ బస్టాండ్'లోకి బస్సులు రాకపోవడంతో అలంకారప్రాయంగా మారింది. నిజామాబాద్ నుంచి బోధన్‌కు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు బోధన్ బస్టాండ్ వద్ద ఉన్న పవన్ టాకీస్ వద్ద బస్సులు ఆగిపోతున్నాయి. దీంతో బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు టాకీస్ వద్ద ఎండలో నిలబడుతున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు.

ఆర్టీసీ ఆదాయానికి గండి..

బోధన్ వైపు వెళ్లే బస్సులు పూలాంగ్ చౌరస్తా నుంచి రావడంతో ఆలస్యం అవుతుంది. అలాగే సకాలంలో బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు ఆటోల్లో వెళుతున్నారు. ఆటో డ్రైవర్లు ఇద్దరు, ముగ్గురు ప్రయాణికులు ఉంటే బోధన్ వరకు వెళుతున్నారు. దీంతో ఆర్టీసీకి ఆదాయంకు గండి పడుతుంది. బోధన్ బస్టాండ్ వద్ద ఆర్టీసీ సిబ్బందిని నియామించి బస్సులో ప్రయాణికులను వెళ్లేందుకు ప్రోత్సాహించాలని ప్రయాణీకులు కోరుతున్నారు. గతంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి నెహ్రూ పార్క్ నుంచి ఆర్టీసీ బస్సులు వెళ్లేవి. దీంతో ఆయా ప్రాంతాల్లో పనిచేసే ప్రయాణికులు సకాలంలో బస్సులో వెళ్లేవారు. ఇప్పుడు ఈ రోడ్డు గుండా ఆర్టీసీ బస్సులకు అనుమతి లేకపోవడంతో ప్రయాణికులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఈ రూట్‌కు బస్సులు లేకపోవడంతో ఆర్టీసీ ఆదాయం తగ్గినట్లు ఆర్టీసీ అధికారుల ద్వారా తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, బోధన్ బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని, బస్సుల ఆలస్యాన్ని నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎండలో ఇబ్బందులు పడుతున్నాం



బోధన్ బస్టాండ్‌లోకి బస్సులు రాకపోవడంతో రోడ్డుపై ఎండలో వేచి చూస్తు ఇబ్బందులు పడుతున్నాం. వర్షాకాలంలో నిలబడ్డానికి చోటు ఉండదు. బస్టాండ్ వద్దకు బస్సులను వచ్చేలా చూడాలి. రోడ్డుపై భారీకేడ్లు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

–చిరంజీవి, నగరవాసి

ర్యాగింగ్‌కు పాల్పడిన వారిని శిక్షించాలి

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): మండలంలోని బర్దిపూర్ శివారులోని తిరుమల ఫార్మసీలో ర్యాగింగ్‌కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు కాలేజీ గేటు ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. కళాశాలలో థర్డ్ ఇయర్ విద్యార్థులు, రెండో సంవత్సరం విద్యార్థుల మధ్య జరిగిన విషయంలో యాజమాన్యం స్పందించకపోవడం శోచనీయమన్నారు. పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు గణేష్ మాట్లాడుతూ.. వేధింపులకు పాల్పడుతున్న సీనియర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలేజీలో ర్యాగింగ్ జరగలేదని సీనియర్లు, జూనియర్ల మధ్య వ్యక్తిగత విషయాల్లో గొడవ జరిగిందని కళాశాల కరస్పాండెంట్ పద్మదేవేందర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ నేతలు

యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ర్యాగింగ్

నిజామాబాద్‌అర్బన్ : తిరుమల నర్సింగ్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ర్యాగింగ్, గొడవలు జరుగుతున్నాయని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ర్యాగింగ్‌పై సమగ్ర విచారణ చేయాలని ఆయన పోలీసులను కోరారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించండి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

సుభాష్‌నగర్: 'టీఎస్‌పీఎస్సీ పేపర్' లీకేజీ ఘటనలపై బోర్డు చైర్మన్‌ను వెంటనే తొలగించాలని ఏబీవీపీ జిల్లా విస్తారక్ నైతం మహేష్ డిమాండ్ చేశారు. 'పేపర్ లీకేజీ' ఘటనను నిరసిస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా, ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వం కుమ్మక్కై రూ.వందల కోట్లు దండుకునే ప్రయత్నం చేశారని, వెంటనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలని డిమాండ్‌చేశారు. లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని, లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలన్నారు. నాయకులు సాయికుమార్, ప్రవీణ్, సాయిలు, శ్రీకాంత్, అభిలాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

'టీఎస్‌పీఎస్సీ' ముట్టడిలో బీజేవైఎం జిల్లా నేతలు

సుభాష్‌నగర్: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్రశాఖ పిలుపు మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి జిల్లా నేతలు శుక్రవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ప్రశ్నాపత్రం లీకేజీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, మంత్రి కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, తెలంగాణ అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్ద నివాళ్లర్పించి టీఎస్‌పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. జిల్లా నుంచి వెళ్లిన వారిలో జిల్లా అధ్యక్షుడు సందగిరి రాజశేఖర్‌రెడ్డి, ఎర్రం సుధీర్, ఆమంద్ విజయ్‌కృష్ణ, పిల్లి శ్రీకాంత్, విపుల్‌రావు, సాయి, రంజిత్, మహేష్ ఉన్నారు.



హైదరాబాద్‌కు తరలిన బీజేవైఎం నాయకులు

'సీతారాముల తలంబ్రాలు' కార్గో బుకింగ్ ప్రారంభం



ఖలీల్‌వాడి: భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాలను ఆర్టీసీ కార్గో ద్వారా బుకింగ్ చేసే సదుపాయం ప్రారంభమైనట్లు జిల్లా కార్గో ఇన్‌చార్జి శంకర్ శుక్రవారం తెలిపారు. మొదటగా 'సీతారాముల వారి కల్యాణ తలంబ్రాల'ను ఆర్ఎం ఉషాదేవి బుక్ చేసుకున్నారు. ఈసందర్భంగా ఆమెకు రషీదును అందజేశారు.

ముగిసిన కంటివెలుగు శిబిరం

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ గ్రామంలో 16 రోజుల పాటు కొనసాగిన కంటి వెలుగు శిబిరం శుక్రవారం ముగిసింది. ఈసందర్భంగా వైద్యులను, సిబ్బందిని సర్పంచ్ తిరుపతిరెడ్డి శాలువతో సన్మానించారు. ఎంపీటీసీ రవి, వీడీసీ సభ్యులు ఉపసర్పంచ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయి ల్ పామ్ సాగు, వేసవిలో ఆరుతడి పంటల సా గుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పసుపు పరిశోధన అధికారి డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు, మార్కెట్ సౌకర్యం గురించి వివరించారు. అలాగే వేసవిలో సాగు చేసే ఆరుతడి పంటల గురించి తెలిపారు. సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్, ఏవోలు హరికృష్ణ, సుమన్, ఏఈవో నరేష్, రవి కుమార్, రైతులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

కమ్మర్‌పల్లి: మండల బాలల పరిరక్షణ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఎంపీపీ గౌతమి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ గౌతమి, కార్యదర్శిగా ఎంపీడీఓ సంతోష్‌రెడ్డి, కన్వీనర్‌గా ఐసీడీఎస్ సీడీపీవో, సభ్యులుగా ఎంఈవో ఆంధ్రయ్య, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్లు, చైల్డ్‌లైన్ ప్రతినిధి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మండల వైద్యాధికారి, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, సహాయ కార్మిక అధికారి, యువజన సంఘాల సభ్యులతో కూడిన కమిటీని నియమించారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సబ్‌స్టేషన్లలో నెలవారీ మరమ్మతులు కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ముబారక్‌నగర్, గూపన్‌పల్లి సబ్‌స్టేషన్లల్లో మరమ్మతులు చేపట్టడంతో శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ కోత ఉంటుందన్నారు.

19న జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారోత్సవం



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం ఈనెల 19న నగరంలోని శ్రావ్య గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు మోటూరి మురళిగుప్తా తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా, మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణగుప్తా, విశిష్ట ఆహ్వానితులుగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా హాజరువుతున్నట్లు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జగదాంబదేవి ఆలయ కమిటీ..



సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో జగదాంబ దేవి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ సరోజ దరిసింగ్ తెలిపారు. చైర్మన్‌గా మాలావత్ గజన్‌లాల్, క్యాషియర్‌గా దేగావత్ పరశురామ్, కార్యదర్శిగా దేగావత్ మోతిసింగ్, సభ్యులుగా టీచర్ మోజీరాం, గుగులోతు భూపతి, ఈశ్వర్, గోపిచంద్, రాజేష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని సన్మానించారు. సమావేశంలో సభ్యులు నాసీలాల్, కపూర, శంకర్, లాల్‌సింగ్, పాట్య, భూపతి, మోహన్ పాల్గొన్నారు.

బీజేవైఎం నేతల అరెస్టు



సిరికొండ: భారతీయ జనతా యువ మోర్చా మండలాధ్యక్షుడు ఎన్నం రంజిత్‌రెడ్డిని సిరికొండ పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాకు వెళ్లకుండా రంజిత్‌రెడ్డిని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

బీజేపీ శ్రేణుల సంబురాల



సుభాష్‌నగర్: హైదరాబాద్ – మహబూబ్‌నగర్ – రంగారెడ్డి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి విజయం సాధించడంతో నగరంలో శుక్రవారం బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు పునరావృతమౌతాయని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ కళ్లు తెరిచి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. నియంతృత్వ, నియంత పోకడలకు పోయే ఈ బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, స్వామి యాదవ్, పంచరెడ్డి లింగం, నారాయణ యాదవ్, దొంతుల రవి, నాగరాజు, శ్రీనివాస్, పుట్ట వీరేందర్, రోషన్, సుక్క మధు,తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

వ్యర్థాలను తొలగించండి



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఖలీల్వాడిలోని ఆస్పత్రుల మధ్య ఉన్న రోడ్డులో పారిశుద్యం అస్తవ్యస్తంగా తయారైంది. ఆస్పత్రుల వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని రోడ్డుపై వేయడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది వెంటనే స్పందించి చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని, స్థానికులు కోరుతున్నారు

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: ప్రశాంత్, సానిటరీ ఇన్‌స్పెక్టర్, నిజామాబాద్

ఫోన్ నంబర్ : 7396633773

కవిత నిర్దోషిగా నిరూపించుకోవాలి

ఖలీల్‌వాడి: ఢిల్లీ లిక్కర్ స్కాంపై ఈడీ అధికారులు చేస్తున్న ఆరోపణలను న్యాయపరంగా, నిర్దోషిగా నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎమ్మెల్సీ కవితపై ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తర్వాత నిర్వహించిన ఉద్యోగ నియామక పరీక్షల్లో 'పేపర్ లీకేజీ' వల్ల నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కానీ ప్రజాప్రతినిధులు ఇవేమీ పట్టించుకోకుండా కవిత కోసం ఢిల్లీకి పయనమవుతున్నారన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు విఠల్ గౌడ్, రాజు, శంకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఆధ్యాత్మికం

కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల ఆలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం స్వామివారికి దోపోత్సవం నిర్వహించారు. అంతకుముందు అశ్వవాహనంపై శ్రీనివాసుడికి మాడవీధుల్లో ఊరేగింపు, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త నర్సింహారెడ్డి, ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి, ఆలయ ధర్మకర్తలు దిల్‌రాజు, నర్సింహారెడ్డి, శిరీష్, విజయసింహారెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి పండుగ



ధర్పల్లి: మండల కేంద్రంతో పాటు గోవిందపల్లి గ్రామంలో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇంటికి ఒకటి చొప్పున ముదిరాజ్ కులస్తులు బోనాలను ఊరేగింపుగా పెద్దమ్మ ఆలయం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. నేడు యజ్ఞం, అన్నదానం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ఇటీవల చీరకు నిప్పంటుకొని నర్సుబాయి మృతిచెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ధర్పల్లి జెడ్పీటీసీ జగన్ శుక్రవారం పరామర్శించారు. పార్టీ మండలాధ్యక్షుడు నారపోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు స్రవంతి ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,200	వెండి (కిలో)	68,650
22 క్యారెట్స్	53,650		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	24	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	70	90	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	10	20	గోబిపువ్వు	25	50
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)–10.45
బలగం –1.20 7.45
కబ్జా–4.30 10.30
స్క్రీన్–2– కబ్జా–10.30 ,7.20
పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి–1.30 ,10.40
సార్–4.40
స్క్రీన్–3– పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి–10.35,7.40
షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)–1.25,10.30
బలగం –430

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– కబ్జా –1.10,4.10,7.10,10.10
స్క్రీన్–2 – పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి–2.10,7.50 –బలగం–5.00,10.40
స్క్రీన్–3– షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)–10.50,1.45,7.35,10.30
స్క్రీన్–4– తు జాతిమే మక్కర్–(హిందీ) –12.10,6.10,9.40 – గనా –3.40

దేవి – పాలనా అబ్బాయి పాలనా అమ్మాయి
నటరాజ్ – షాజమ్
లలితామహల్ – కబ్జా
విజయ్ – బలగం